## మైసమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు సబితారెడ్డి, కాలె యాదయ్య

కడ్తాల్, మే 28 : మైసిగండి మైసమ్మతల్లిని మంగళవారం మధ్యాహ్నం మహేశ్వరం, చేవెళ్ల ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, కాలె యాదయ్య దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, కందుకూరు, శంకర్‌పల్లి, నవాబ్‌పేట మండలాల పీఏసీఎస్ చైర్మన్లు చంద్రశేఖర్, శశిధర్‌రెడ్డి, రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన మహిళకు సన్మానం



గోల్డ్ మెడల్ సాధించిన కవితను సన్మానిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు

కడ్తాల్, మే 28 : భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్థం చేసి గోల్డ్‌మెడల్ సాధించిన మహిళను ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన కవిత భగవద్గీతలోని 700 శ్లోకాలను చూడకుండా చెప్పినందుకు ఇటీవల హైదరాబాద్‌లోని దత్తాపీఠం వారు గోల్డ్ మెడల్‌తో సత్కరించారు. ఈ మేరకు మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కవిత, సంతోష్‌కుమార్ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్, ఆర్యవైశ్య సంఘం మండల గౌరవాధ్యక్షుడు గంప శ్రీను, ప్రధాన కార్యదర్శి రాముగుప్తా, ఉపాధ్యక్షుడు నారాయణగుప్తా, యువజన అధ్యక్షుడు వీరేంద్రగుప్తా, సభ్యులు వెంకటయ్యగుప్తా, రఘుగుప్తా, వీరేశ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



మృతి చెందిన రైతు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న చైర్మన్ చేగూరి భరత్‌కుమార్‌యాదవ్

అబ్దుల్లాపూర్‌మెట్, మే 28 : బాటసింగారం రైతు సేవా సహకార సంఘంలో సభ్యుడైన మజీద్‌పూర్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన భార్య భారతమ్మకు మండల కేంద్రలోని సంఘం ప్రధాన కార్యాలయంలో మంగళవారం చైర్మన్ భరత్‌కుమార్‌యాదవ్ రూ.25వేల చెక్కు అందజేశారు. ఆయన వెంట డైరెక్టర్లు బాల్‌రెడ్డి, రాములు, మహిపాల్‌రెడ్డి, మేనేజర్ ఐలేశ్‌యాదవ్ ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.4 లక్షల విరాళం



దాతను సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

చేవెళ్ల రూరల్, మే 28 : మండల పరిధి తండగిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారు. మంగళవారం హైదరాబాద్‌కు చెందిన సాయి హనుమాన్ ఆలయ నిర్మాణంలో తమ వంతు సాయంగా రూ.4 లక్షలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ ఆలయ కమిటీ సభ్యులకు దాత సాయిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## సమాజ సేవలో భాగస్వాములవ్వాలి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, మే 28 : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కష్టాలో ఉన్న వారిని ఆదుకోవడమే రాధాకృష్ణ ట్రస్టు లక్ష్యమని కడ్తాల్ జడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని కొంఢ్రిగానిబోడుతండాలో బోడ్యానాయక్, సాలార్‌పూర్ గ్రామానికి చెందిన కర్రె కుర్వయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు రాధాకృష్ణ ట్రస్టు తరఫున జడ్పీటీసీ ఐదు వేల చొప్పున రూ.10 వేలు, ఎంపీటీసీ ప్రియ రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలీపంతూనాయక్, నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం, బాబా, శంకర్, గోపాల్, జైపాల్, ధాస్యానాయక్, కుమార్, రాజు, పాండు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి పెద్దపీట

హయత్‌నగర్, మే 28 : డివిజన్ పరిధిలోని నూతనంగా వెలుస్తున్న కాలనీల అభివృద్ధికి ప్రణాళికాద్ధంగా పెద్దపీట వేస్తామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్‌లోని స్వగృహ కాలనీలో జరుగుతున్న తాగునీటి పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వగృహ కాలనీలో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



మంచాల: జాపాలలో విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



కడ్తాల్: రైతులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయ శాఖ విస్తరణాధికారిణి వందన

# రైతులూ జాగ్రత్త

### విత్తనాల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి

- మండల వ్యవసాయ అధికారులు
- కొనసాగుతున్న రైతు అవగాహన సదస్సులు

ఆమనగల్లు, మే 28 : రైతులు విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి అన్నారు. మండల పరిధిలోని చింతలపల్లి, మంగళపల్లి, విఠాయిపల్లి గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో, ఏఈవోలు మాట్లాడుతూ విత్తనాల ఎంపిక, పంట మార్పిడి పద్ధతిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పచ్చిరొట్ట విత్తనాల ప్రాముఖ్యత, సేంద్రియ వ్యవసాయం వలన కలిగే లాభాలను అధికారులు రైతులకు వివరించారు. అనంతరం మండల పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలను ఏవో అరుణకుమారి ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువులు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి, విస్తరణ అధికారులు రాణి, సాయిరాం, శివతేజ, మీనాక్షి, రైతులు, ఫర్టిలైజర్ డీలర్లు రవి, వెంకటయ్య, నర్సింహారెడ్డి, సురేందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

**లైసెన్స్ డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి**

మంచాల: రైతులు విత్తనాల కొనుగోలులో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవో లింగస్వామి అన్నారు. మంచాల మండలం జాపాల, బోడకొండ గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల సాగు, విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు లూజ్‌గా అమ్మే విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు విత్తనాల కంపెనీ పేరు, ప్యాకింగ్ తేదీ గడువు, ముగింపు తేదీ వివరాలను జాగ్రత్తగా గమనించి తీసుకోవాలని చెప్పారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతు డీలర్ల నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని వారికి సూచించారు. ఎవరైనా లూజ్ విత్తనాలు అమ్మినట్లైతే వెంటనే రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు సాయిశ్రీ, సరిత, రైతులు పాల్గొన్నారు.

**నాణ్యమైన విత్తనాలే కొనాలి**



షాద్‌నగర్‌రూరల్ : విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

చేవెళ్ల రూరల్ : రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలు జోరుగా నిర్వహిస్తున్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి, ముడిమ్యాల్, మల్కాపూర్, గుండాల గ్రామాల్లో నకిలీ విత్తనాలు, విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి తులసి హాజరై రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు స్వాతి ప్రియ, వరుణ్, రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

**అధికారుల సలహాలను పాటించాలి**

కడ్తాల్ : అన్నదాతలు పంటల సాగులో అధికారుల సలహాలు, సూచనలను పాటించాలని మండల వ్యవసాయ శాఖ విస్తారణాధికారులు వందన, అభినవ్, కేదార్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మద్దెలకుంటతండా, గోవిందాయిపల్లి, ఏక్వాయిపల్లి గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానకాలం సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు**

షాద్‌నగర్‌రూరల్ : నకిలీ విత్తనాలను అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి నిశాంత్‌కుమార్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద, దేవునిపల్లి, చిల్కమర్రి, బుచ్చిగూడ గ్రామాల్లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాన సదస్సులను నిర్వహించారు. రైతులు ప్రధానంగా లూజుగా ఉన్న సంచులల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తీసుకోవాలన్నారు.



ఆమనగల్లు :ఓ ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారిణి అరుణకుమారి



చేవెళ్లరూరల్ : రావులపల్లి గ్రామంలో అవగాహన కల్పిస్తున్న ఏఈవో వరుణ్



చేవెళ్లరూరల్ : గుండాల గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న స్వాతిప్రియ

## నిబంధనలు పాటించాలి

చేవెళ్లటౌన్, మే 28: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ట్రాఫిక్ ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అందుకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే వారి పై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

కడ్తాల్, మే 28 : ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. మంగళవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుర్లకుంట, నాగిరెడ్డి చెరు వు, దేవరా చెరువుల్లో గల బోర్లను పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌తో కలిసి ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో నాయకులు బీచ్యానాయక్, మల్లయ్య, బ్రహ్మచారి పాల్గొన్నారు.

## గుట్కా ప్యాకెట్ల పట్టివేత

షాద్‌నగర్, మే 28 : ప్రభుత్వ నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్నారనే పక్క సమాచారంతో షాద్‌నగర్ పోలీసులు తనిఖీలు నిర్వహించి మంగళవారం రూ. 50 వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. షాద్‌నగర్ పట్టణంలోని పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించగా.. పరిగి రోడ్డులో ఉన్న ఓ షాపులో నిషేధిత గుట్కాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## రుణాలు చెల్లించాలి

మణికొండ, మే 28: శంషాబాద్ మండలం మల్కారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ పాలకవర్గ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బుర్కుంట సతీశ్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సంఘంలోని వ్యవసాయ దారులందరు కూడా వారు పొందిన స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి రుణ సౌకర్యానికి అర్హత పొందాలన్నారు. సంఘం పరిధిలో గ్రామ ప్రజలకు, రైతు సభ్యులకు వారి అవసరం తీర్చేదదుకు స్థానిక మల్కారం గ్రామం సర్వే నంబర్ 43లో 200 ఎరరాల స్థలంలో నాబార్డ్ సహకారంతో రెండు 1500 ఎంటీ గోదాం నిర్మించుకునేందుకు తీర్మానం చేశామన్నారు. పాత అప్పులు వసూలు చేసి వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు, రసాయనిక ఏరువులు అమ్ముటకు నూతన రుణాలు ఎల్‌టీ అప్పులు దుకోట్లు, పంట రుణాలలు రెండు కోట్లు మంజూరు జరిగిందన్నారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు మేకల ప్రభుసాగర్, డైరెక్టర్లు అయినా రవికాంత్‌రెడ్డి, కాసుల బాల్‌రాజ్‌గౌడ్, హీరేకర్ శివాజీ, పిండి లక్ష్మికృష్ణారెడ్డి, బోనగిరి సత్తయ్య, తెలుగు శంకరయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తే చర్యలు

తుర్కయాంజాల్, మే 28 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూర్ రెవెన్యూ సర్వే నంబర్ 83లో పలువురు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రీకాస్ట్ గోడలను ఏర్పాటు చేయగా స్థానికుల ఫిర్యాదుతో అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ రవీందర్ దత్తు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆ గోడలను తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్‌దత్తు మాట్లాడుతూ మునగనూర్ సర్వే నంబర్ 83లో పలువురు వ్యక్తులు సుమారు 1000 గజాల స్థలంలో ప్రికాస్ట్ గోడలను ఏర్పాటు చేశారని, వాటిని తొలగించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని హద్దులను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



ప్రీకాస్ట్ గోడలను తొలగించిన రెవెన్యూ అధికారులు

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

మణికొండ, మే 28: రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పారిశుధ్య జవాన్లతో టెలికాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు, కామటీలు, చెత్త సేకరణ కార్మికులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రీ-మాన్‌సూన్ కార్యక్రమం అన్ని వార్డుల్లో నిర్వహించాలన్నారు. మ్యాన్‌హోల్స్‌లో మట్టి లేకుండా చూసుకోవాలని, రోడ్ల పక్కన ఎలాంటి మట్టి కుప్పలు, చెత్త కుప్పలు, చెట్లు, చెదారాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఫుట్‌పాత్‌లపైన ఎలాంటి వాటర్ డ్రైనేజ్ పక్కన చెత్తచెదారాలు ఉండకుండా చూడాలన్నారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్‌కు తరలించాలన్నారు. వర్షం వచ్చే స్థితిలో ఏమైనా అత్యవసరంలో ఇల్లు పడిపోయే స్థిలో ఉన్నట్లయితే వెంటనే యజమానులకు అవగాహన కల్పించి శిథిలావస్థకు చేరిన ఇండ్లను ఖాళీ చేయించాలన్నారు. వాటర్ స్టాగ్నెట్ పాయింట్స్ ఎక్కడున్నా ఐడెంటిఫై చేసి వాటిని అత్యవసరంగా గుర్తించాలని చెప్పారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కాకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. 24/7 అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను నివృత్తి చేయాలన్నారు. ఈ మేరకు జవాన్లు తమ వార్డు కార్యాలయాల్లో కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో పారిశుధ్య కార్మికులు, కామాటిలు, చెత్త సేకరణ కార్మికులు పాల్గొన్నారు.



పారిశుధ్య సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతున్న పారిశుధ్య జవాన్

## చెరువులో పడి మహిళ మృతి

బడంగ్‌పేట, మే28: చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కథనం ప్రకారం.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్ద చెరువులో మధ్నాహ్నం సమయంలో ఓ మహిళ చెరువులో పైకి తేలి ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా మృతి చెందిఉంది. మహిళ కండ్ల జోడు, నడుము బెల్టు చెరువు ఒడ్డున పెట్టి చెరువులోకి దూకినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా లమార్చురీకి మృతదేహాన్ని తరలించినట్లు పేర్కొన్నారు.

## సకాలంలో యూనిఫాంను అందజేయాలి

- మండల పరిషత్ అధ్యక్షురాలు కొప్పు సుకన్య



విద్యార్థుల యూనిఫాం క్లాత్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ సుకన్య

యాచారం, మే28: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో యూనిఫాంను అందజేయాలని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో విద్యార్థుల యూనిఫాం క్లాత్ కటింగ్ సెంటర్‌ను ఆమె స్థానిక ఎంపీడీవో నరేందర్‌రెడ్డితో కలిపి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థుల యూనిఫాం కుట్టు విషయంలో ప్రైవేట్ వ్యక్తులకు కాకుండా డ్వాక్రా మహిళలకు అప్పగించడం సంతోషకరమన్నారు. దీంతో మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. విద్యార్థుల యూనిఫాం సైజు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, సీసీలు పాల్గొన్నారు.

## పంచవటికాలనీలో కమిషనర్ పర్యటన

మణికొండ, మే 28: మణికొండ మున్సిపల్ పరిధిలో నెలకొన్న ప్రతి సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం పంచవటికాలనీలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీవాసులు పలు సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. బుల్కాపూర్ నాలా పూడికతీత పనులు, మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని కోరారు. గుంతలమయంగా మారిన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలం మొదలయ్యేలోగా గుంతలన్ని పూడ్చకపోతే ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. మొయిన్ రోడ్డులో ట్రాన్స్‌కో అధికారులు కట్టిన చాంబర్ రోడ్డు చాలా ఎత్తుగా ఉండడం వల్ల ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. దానిని సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. కాలనీలో చాలా మంది బిల్డర్లు నిబంధనలకు విరుద్ధంగా ఆరు అంతస్తులు, ఆపై పెంట్ హౌజ్‌లు నిర్మిస్తున్నారన్నారు. వీటిని వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలన్నిటి పరిష్కరించి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీపతిరెడ్డి, వైజీకే మూర్తి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



పంచవటికాలనీలో పర్యటించిన కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు